RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక

# సమానత్వం కోసం నినదించే గొంతులు ఒక్కటైతే బంగారు భారతం సాధ్యమే...!

మానవత్వపు విలువలు మరిచి మతాల మంటల్లో మగ్గుతున్న భారతం.కులాల కుంపట్లో కారుచిచ్చులా కాలుతున్న భారతం.మానవత్వం మంట కలిసి సమానత్వం సన్యాసం పుచ్చుకొని ఆధ్యాత్మికత పేరుతో ఆటలాడుతున్న భారతం.మనిషి మనిషికి మధ్య అంతరాలు ఏర్పాటు చేసి కలహించుకుంటున్న భారతం.ఈ బాధాకరమైన చిత్రం నేటి భారతదేశ ముఖచిత్రం.75 ఏళ్ల స్వాతంత్ర్యం తర్వాత కూడా మనం ఇప్పటికీ ఆ మత-కుల గోడల మధ్యనే కొట్టుమిట్టాడుతున్నాం.ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి,ఒక జాతి నుంచి మరొక జాతికి,ఒక మతం నుంచి మరొక మతానికి పొత్తు కుదరడం లేదు.మనం మనుషులందరినీ సమానంగా చూడగలిగితే భావి భారతం యొక్క భవిష్యత్ దానంతట అదే మార్పును స్వీకరిస్తుంది.ఆధ్యాత్మికత అనే పేరుతో కొందరు తమ స్వార్థాల కోసం సమాజాన్ని చీల్చి చెండాడుతున్నారు.మానవత్వం అనే మంట మండుతున్నప్పుడు, సమానత్వం సన్యాసం పుచ్చుకుని కొండపైకి వెళ్లిపోతున్నప్పుడు ఈ దేశం ఎలా ఒక్కటవుతుంది? ఇక్కడే ఒక ప్రశ్న ఉద్భవిస్తుంది...ఈ భారతాన్ని ఒక్కటి చేయాలని, సమానత్వపు పరిమళాలు వెదజల్లాలని, సమతా-మమతా వర్ధిల్లాలని కోరుకునే గొంతులు విడివిడిగా ఎందుకు ఉండాలి?ఒక్కొక్కరు ఒక్కొక్క మూల నుంచి నినదిస్తున్నారు.ఒకరు మతసామరస్యం గురించి, మరొకరు కుల వ్యతిరేకత గురించి,ఇంకొకరు స్త్రీ-పురుష సమానత్వం గురించి.కానీ,ఈ నినాదాలన్నీ ఒకే గొంతుకగా,ఒకే తీవ్రతతో,ఒకే దిశగా మారితే? అప్పుడు కదా మనం కలలుగన్న భారతం దర్శనమిస్తుంది.చరిత్ర కూడా మనకు ఇదే చెబుతోంది కదా..ఏకత్వం ఎప్పుడూ బలవంతమైనదని, అందుకే ఆ చరిత్ర పాఠాలను మనం అందిపుచ్చుకోవాలి.ఈ దేశంలో సమానవత్వం సాధించడం కోసం మహాత్మా జ్యోతిరావు పూలే, మాతా సావిత్రి బాయి పూలే, భగత్ సింగ్, డా.బీఆర్ అంబేద్కర్,పెరియార్ వంటి మహానుభావులు వివిధ కాలాల్లో విడివిడిగా పోరాడినా,వారి ఆలోచనలు మొత్తం సమానత్వం,స్వేచ్ఛ,సౌభ్రాతృత్వం అనే ఒకే లక్ష్యం వైపు పయనించాయని గుర్తెరగాలి. ఈరోజు కూడా ఈ దేశానికి వారు చూపిన మార్గం అవసరం ఏర్పడింది.మతాలు, కులాలు మనల్ని విడగొట్టినప్పుడు,మనం వాటిని అధిగమించి ఒక్కటి కావాలి.సమాజంలోని ప్రతి వ్యక్తి విద్యార్థి నుంచి ఉద్యోగి వరకు, రైతు నుంచి కళాకారుడు వరకు ఈ సందేశాన్ని ఒక్క గొంతుకగా వ్యాప్తి చేయాలి.ఒక్కటైతే ఏమవుతుంది?సమానత్వం కోసం ఆరాట పడుతూ పోరాటం సాగించే వారంతా ఒక్కటైతే భావి భారతం బంగారు భారతంగా మారుతుంది.అలాంటి భారతంలో మతం పేరుతో ద్వేషం ఉండదు,కులం పేరుతో అవమానం ఉండదు, ఆధ్యాత్మికత పేరుతో మోసం ఉండదు.ప్రతి మనిషి తన సామర్థ్యానికి అనుగుణంగా గౌరవంగా జీవించగల దేశంగా, యువత స్వప్నాలు సాకారం చేసుకునే దేశంగా,మహిళలు, దళితులు,ఆదివాసులు,అల్ప సంఖ్యాకులు అందరూ సమానంగా నడిచే దేశంగా ఉద్భవిస్తుంది.ఈ మార్పు మన చేతుల్లోనే ఉంది.విడివిడిగా వినిపించే గొంతులు ఇప్పుడు ఒక్కటి కావాలి.సోషల్ మీడియా,రాజకీయాలు, విద్యాసంస్థలు, సాహిత్యం, సినిమా ప్రతి రంగంలోనూ సమానత్వం ఒక్క సూత్రంగా మారాలి."భారత మాతాకీ జై" అన్నప్పుడు అది కేవలం నినాదం కాకుండా,ప్రతి భారతీయుడికీ సమాన హక్కులు ఉన్నాయని హామీ ఇచ్చే రణనినాదం కావాలి.మతాల మంటలు,కులాల కుంపట్లు ఆర్పి,మానవత్వం దీపం వెలిగించి,సమానత్వం పుష్పం వికసింపజేస్తే...అప్పుడు ఈ భారతం నిజంగా స్వర్ణ భారతమవుతుంది.ఆ రోజు ఎంతో దూరం కాదు.మనం ఒక్కటి అయితే సాధ్యమే.జై భారత్! జై సమానత్వం!



??గంట సోమన్న,సీనియర్ జర్నలిస్ట్.

# ఆదిభట్ల గ్రామ ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

**- ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి ని కలిసిన ఈసీ శేఖర్ గౌడ్, (మామ)**

(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) ఫిబ్రవరి26:- ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డిని కలిసిన ఆదిభట్ల గ్రామ ప్రజలు ఆదిభట్ల గ్రామంలో ఇండ్ల స్థలాలు ఇవ్వాలని ఈ సి శేఖర్ గౌడ్ మామ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని కలవడం జరిగింది. ఎమ్మెల్యే ఆదిభట్ల గ్రామస్తులకు ఎలక్షన్ లో ఇచ్చిన హామీ మేరకు గ్రామములో 44 సర్వే నంబర్ లో 10 ఎకరాలు ప్రభుత్వ భూమి కలదు, ఆదిభట్ల ఉన్నటువంటి ఈ ప్రభుత్వ భూమి నేను ఇచ్చిన హామీ మేరకు ఆదిభట్ల గ్రామస్తులకు ఈ సర్వే నంబర్ లో ఇళ్ల స్థలాలు కేటాయిస్తానని గత కొన్ని రోజులుగా సిసిఎల్ నడుస్తున్నటువంటి కేస్ కొట్టేయడం జరిగింది. ఇది గవర్నమెంట్ ల్యాండ్ అని సిసిఎల్ డిక్లరేషన్ చేసింది అతి తొందరలో ఆదిభట్ల గ్రామస్తులకు పాట్ల పంపిణీ చేయడం జరుగుతుంది. అని ఎమ్మెల్యే చెప్పడం జరిగింది.



# పసిపాప మృతికి న్యాయం జరిగే వరకు బాధిత కుటుంబానికి అండ

**- బీసీ యువ నాయకుడు పవన్ వాల్మీకి..**

(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) ఫిబ్రవరి26:- నాగర్ కర్నూల్ జిల్లాలోని కుమ్మెర గ్రామంలోని మల్లన్న జాతర సందర్భంగా జరిగిన కులవివక్షత సంఘటనకు బలి అయిన 2 నెలల పసి పాప మృతి ని ఖండిస్తూ దీజ.రాజ.రా.జీరాజ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన నిరసన ధర్నా కార్యక్రమంలో ఈరోజు బీసీ యువ నాయకుడు పవన్ వాల్మీకి పాల్గొని పసిపాప కుటుంబానికి తగిన న్యాయం చేయాలని కోరడం జరిగింది. అదేవిధంగా పసిపాప మరణాన్ని కారణమైన వారిని తక్షణమేఅరెస్టు చేయాలని పసిపాప మృతికి న్యాయం జరిగే వరకు తమ పోరాటం ఆగదని బాధిత కుటుంబానికి అండగా నిలుస్తామని తెలియజేసిన బీసీ యువ నాయకుడు పవన్ వాల్మీకి.



# మృతుని కుటుంబానికి ఆర్ధిక సహాయం అందజేత

**- రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ అధినేత జర్పుల దశరథ్ నాయక్, స్థానిక సర్పంచ్ సేవ్య నాయక్.**

(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) ఫిబ్రవరి26:- కడ్తాల్ మండల కేంద్రంలోని గానుగు మర్ల తండ గ్రామపంచాయతీ పరిధిలోని పోచమ్మ గడ్డ తండా కు చెందిన జర్పుల సేవ్య నాయక్ ఉదయం అనారోగ్య కారణాలవల్ల మరణించారు.వారి పార్థవ దేహానికి నివాళులర్పించి పూలమాలవేసి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5000 రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది అలాగే గానుగు మల్ల తండా సర్పంచ్ సేవ్య నాయక్ 10000 పదివేల రూపాయలను మృతుని కుటుంబ సభ్యులకు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్ మాట్లాడుతూ అనాధ నిరుపేద మృతుల కుటుంబాలకు రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ అండగా ఉంటుందని గానుగు మల్ల తండా గ్రామపంచాయతీ పరిధిలోని పోచమ్మ గడ్డ తండకు చెందిన జర్పుల సేవ్య నాయక్ చాలా నిరుపేద కుటుంబమని అట్టి కుటుంబ సభ్యులకు మనోధైర్యం నింపి తన రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఎలాంటి సహాయ సహకారాలు చేయాలన్న మృతుని కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా కల్పిస్తూ తన చారిటబుల్ ట్రస్ట్ నుండి 5వేల రూపాయలను ఇవ్వడం జరిగిందని అలాగే స్థానిక సర్పంచ్ సేవ్య నాయక్ 10వేల రూపాయలను మొత్తం 15 వేల రూపాయలను మృతుని మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి మృతుడు జర్పుల సేవ్య నాయక్ కుటుంబానికి అందించడం జరిగిందని ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లక్ష్మతి నాయకులు టిక్ లాల్ శంకర్ సేవ్య కిషన్ తేజు నవీన్ రాము ప్రశాంత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# వేడుకగా రాజస్థాన్ హైకోర్టు జడ్జి జస్టిస్ లక్ష్మణ్ కుమార్తె వివాహం



**హైదరాబాద్, ఫిబ్రవరి 26:** రాజస్థాన్ హైకోర్టు జడ్జి జస్టిస్ మున్నూరి లక్ష్మణ్ -మధుమతి మున్నూరి దంపతుల కుమార్తె శ్రేయ వివాహం కీ.శే. కంఠం విశ్వేశ్వర రావు వాణిశ్రీ దంపతుల కుమారుడు పృథ్వీతో గురువారం హైదరాబాద్ లోని ది అడ్రస్ కన్వెన్షన్ అండ్ ఎగ్జిబిషన్స్ లో ఘనంగా జరింది. వివాహ వేడుకకు సీఎం రేవంత్ రెడ్డి తో పాటు పలువురు మంత్రులు, ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నేతలు, మున్నూరుకాపు కుల సంఘాల ప్రతినిధులు, కుల ప్రముఖులు, హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో అడ్వొకేట్స్ కాసుల వినోద్, కుటుంబ సభ్యులు, కొండూరు వినోద్ కుమార్, బంధు మిత్రులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.



# హైదరాబాద్ లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్






(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) ఫిబ్రవరి26:- సీఎం కార్యాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో తెలంగాణ విద్య కమిషన్ చైర్మన్, సభ్యులు డా. చారకొండ వెంకటేష్ ఇతర సభ్యులు సమావేశం అయ్యారు.రాష్ట్రంలోని పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించేందుకు, వివిధ రంగాల్లో నైపుణ్యం కలిగిన విద్యార్థుల అభివృద్ధి దిశగా పాఠశాలల పనితీరును పునఃసమీక్షిస్తున్న విద్య కమిషన్ సభ్యులను ముఖ్యమంత్రి అభినందించారు. ముఖ్యంగా ఉన్నత విద్యావంతుడు, విద్య కమిషన్ సభ్యుడు డా. చారకొండ వెంకటేష్ ని ప్రత్యేకంగా ప్రశంసించారు. సభ్యుడిగా దాదాపు 3000 పాఠశాలలను తనిఖీ చేసి, విద్యార్థుల సమస్యలపై నిరంతరం అధికారులతో చర్చిస్తూ తక్షణ పరిష్కార చర్యలు తీసుకుంటున్నారని అభినందించారు. గత 18 నెలల్లో విద్య కమిషన్ సభ్యులుగా అనేక విద్యా సంస్థలను సందర్శించి, విద్యా వ్యవస్థపై సమగ్ర విచారణ జరిపామని తెలిపారు. విద్యా వ్యవస్థలో అవసరమైన మార్పులపై దాదాపు 400 పేజీల సమగ్ర నివేదికను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కమిషన్ చైర్మన్, కమిషన్ సభ్యులు సమర్పించినట్లు పేర్కొన్నారు. విద్య పట్ల ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బలమైన అండగా నిలుస్తాయని ముఖ్యమంత్రి అన్నారు. ప్రభుత్వం తీసుకున్న తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు నిర్ణయం హర్షణీయమని తెలిపారు. పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు వల్ల విద్యార్థులకు మెరుగైన విద్య, వైద్య సదుపాయాలు, క్రీడా అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు కూడా నాణ్యమైన విద్య అందుకోవాలనే ఉద్దేశంతో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు చేశామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.సభ్యులు డా. చారకొండ వెంకటేష్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం ఉండాలని కోరారు. భవిష్యత్తు తరాలు గొప్ప స్థాయికి ఎదగాలంటే ఇంగ్లీష్ విద్య అత్యంత ముఖ్యమని ముఖ్యమంత్రికి వివరించారు.రానున్న బడ్జెట్ సమావేశాల్లో 100 తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటుకు సంబంధించిన వివరాలు అందించాలని కోరగా, ఈ బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తామని సీఎం తెలిపారు. ఆరుట్లలోని తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను సందర్శిస్తానని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. విద్య కమిషన్ సమర్థవంతంగా పని చేస్తుందని అభినందించారు. ఈ సమావేశంలో తెలంగాణ ప్రభుత్వ సలహాదారులు (ప్రజా వ్యవహారాలు) ఖ. కేశవ రావు, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఓయూ వీసీ ప్రో. కుమార్, డా.బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వీసీ ప్రో. ఘంటా చక్రపాణి, విద్యాశాఖ కాలేజీ ఎడ్యుకేషన్ కమిషనర్ దేవసేన, ఇూజు డైరెక్టర్ శ్రీ నవీన్ నీకోలాస్, ఉన్నత స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# పసిపాప మృతికి బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలి



**కాచిగూడ, ఫిబ్రవరి 26:** ఇటీవల నాగర్ కర్నూల్ లో జరిగిన అత్యంత విషాద ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి పసిపాప కుటుంబానికి రూ. ఒక కోటి ఎక్స్ గ్రెసియా ఇచ్చి, ప్రభుత్వ ఉద్యోగం, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు ఇవ్వాలని జాతీయ బీసీ మహాసభ అధ్యక్షుడు రాజేందర్ పటేల్ గౌడ్ డిమాండ్ చేశారు. గురువారం కాచిగూడలో ఆయన మాట్లాడుతూ జాతరలో 2 నెలల పసిపాప మృతి చెందడం రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశమైందని, అయినప్పటికీ ప్రభుత్వానికి చీమ కుట్టి నట్లుగా లేదని ధ్వజమెత్తారు. మల్లన్న జారతకు సరియైన పోలీసుల భద్రత లేకపోవడంతోనే ఈ సంఘటన జరిగిందని ఆరోపించారు. అభం, శుభం తెలియని 2 నెలల పసిపాప మృతి జరిగి రోజులు గడుస్తున్నప్పటికీ నిందితులపై ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటని, పసిపాప మృతికి బాధ్యులైన వ్యక్తులను తక్షణమే అరెస్ట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# డ్వాక్రా మహిళా బిల్డింగు శంకుస్థాపన

(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) ఫిబ్రవరి26:- అబ్దుల్లాపూర్ మెట్ గ్రామపంచాయతీ జన్నారం కాలనీలో ఉదయం డ్వాక్రా మహిళ బిల్డింగు శంకుస్థాపన చేయడం జరిగింది. అదేవిధంగా ప్రాథమిక పాఠశాలలో మరుగుదొడ్లకు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మందుగుల విజయశ్రీశైలం గౌడ్ మరియు ఉపసర్పంచ్ అంతటి సుష్మా అశోక్ గౌడ్ పంచాయతీ సెక్రెటరీ తుల్జా ప్రసాద్ వార్డు సభ్యులు మాచగోని మహేందర్ ముదిరాజ్, తాటిపల్లి రమేష్ గౌడ,జీవన్ రెడ్డి, శివకుమార్, దశరథ , బుర్ర శ్రీనివాస్, రాఘవేంద్ర , దీపిక నాగరాజు,నరసింహ మంజుల, దర్శనం యాదయ్య, శ్రీలత, బండి సునీత ఉపేందర్, మరియు



